<u>శ్రీ రాజ్నాథ్ సింగ్ గారి ఉత్తర ప్రతిపై ప్రధాన మంత్రి గారికి వ్రాసిన ఉత్తరం:</u>

రాజ్నాథ్ సింగ్

పార్లమెంటు సభ్యులు

(లోక్ సభ) తేదీ: 01.12.2013

గౌరవ ప్రధాన మంత్రి గారికి,

మణిపూర్ రాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని ఉన్న మ్యాన్మార్ అంతర్జాతీయ సరిహద్దుకు సంబందించిన కొన్ని నిజాలను మీ దృష్టికి తీసుకు రాదలిచాను. ఈ నిజాలను శ్రీ చావ్బ సింగ్ నాయకత్వంలోని బీజేపి యొక్క మణిపూర్ రాష్ట్రశాఖ వారు నా దృష్టికి తెచ్చారు.

1. మణిపూర్ రాష్ట్రం మునుపు దక్షిణ-తూర్పు ఆసియాలో ఒక స్వతంత్ర్య రాచరిక వ్యవస్థక్రింద ఉన్నప్పుడు దానికి అనేక దక్షణ ఆసియా దేశాలతో సాంస్కృతిక సంబందాలు ఉండేవి. ఆ రాచరిక వ్యవస్థయెక్క సరిహద్దులు ఉత్తరంలో బ్రహ్మపుత్ర నది దక్షణ ఒడ్డు వరకు, దక్షణంలో లూసి కొండల వరకు, తూర్పున బర్మా లోని ఇర్రవాడ్డి-చింద్విన్ నదుల సంగమం వరకు, పడమర అస్సాం లోని కచార్ లోయ జిల్లా వరకు ఉండేవి. (బ్రిటీష్ ఇండియా యొక్క తూర్పు సరిహద్దులపై నివేదిక: కెప్టన్ ఆర్.బి. పెంబెర్తాన్-1835).

2. బ్రిటీష్ ప్రభుత్వం కాలంలో ఈ స్వతంత్ర్య రాష్ట్రం యొక్క సరిహద్దులు తరుగుతూ వచ్చాయి, ముఖ్యంగా మణిపూర్ ప్రాంతీయుల ప్రమేయం లేకుండా బ్రిటీష్ వారు ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం వలన. పిబ్రవరి 24, 1826 నాడు యండబో లో కుదుర్చుకొన్న శాంతి ఒప్పందం, జనవరి 9, 1834 నాడు కాబా లోయను గురించి సన్యాచ్చి కొండపై సంతకాలు పెట్టిన ఒప్పందాల వలన మణిపూరు యొక్క తూర్పు సరిహద్దు ఇప్పుడున్న సరిహద్దు స్థాయికి క్రుసించింది. ఈ ప్రక్రియలో ఒకే సంస్కృతి సంప్రదాయాలు కలిగిన తేగల వారి మధ్య సంబంధాలు తెగిపోయాయి (సోమారా ప్రాంతంలోని 12 తన్గఖుల్ జాతి వారి గ్రామాలు, ఖంగపాట్ తెగకు చెందిన ఐదు గ్రామాలను బర్మా రాజులకు అప్పజెప్పారు). ఇప్పటికి కూడా ఆ సంఘటనల ప్రభావం మణిపూర్ ప్రజలపై ఉండడంతో వారు ఈ విషయంలో సున్నిత స్వభావంతో వ్యవహరిస్తున్నారు.

3. ముందటి భారత గవర్నర్ జెనరల్, మనిపూరు మహారాజు కలిసి యదాతద పరిస్తితులను అనుసరించెట్టు ఒప్పుకొంటూ వ్రాసిన పత్రాలు, ఈ ప్రాంతాన్ని భారత దేశంలో కలిపెందుకు అవసరమైన పత్రాలపై ఆగస్టు 11, 1947 నాడు సంతకాలు పెట్టారు. తదుపరి అక్టోబరు 15, 1950 నాడు ఈ ప్రాంతాన్ని భారత దేశంలో కలిపెందుకు అంగీకరిస్తూ మణిపూర్ మహారాజు మణిపూర్ ను కలిపే ఒప్పందంపై సంతకాలు పెట్టారు, తద్వారా మణిపూర్ భారత దేశలో ఒక రాష్ట్రంగా చేరింది. ఆ విధంగా ఆ రాష్ట్రం యొక్క సరిహద్దును కాపాడే, నిర్వహించే బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నది. భారత-బర్మాల సరిహద్దును నిర్ధారిస్తూ మార్చి 10, 1967 నాడు రంగూన్ లో ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు పెట్టారు. 1967లోని ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ సరిహద్దును పారంపర్యంగా ఉన్న సరిహద్దు గీత ప్రకారం నిర్ణయించాలని నిశ్చయించారు. కానీ, ఒప్పందం తరువాత నిజమైన సరిహద్దును మన దేశంలోని ప్రాంతాల్లోకి నేట్టారు. రెండు దేశాలూ ఆ ఒప్పందాన్ని సరిదిద్దారు, సరిదిద్దడానికి అవసరమైన పత్రాలపై సంతకాలు చేసి క్రొత్త ఢిల్లీ లో మే 30, 1967 నాడు పత్రాలు ఇచ్చిపుచ్చుకొన్నారు.

4. నిజానికి భోతికంగా సరిహద్దును నిర్ణయించే ప్రక్రియను ఏప్రిల్ 5, 1975 నాడు మొదలు పెట్టారు, అదికూడా రాష్ట్రానికి సంబంధించిన అధికారుల ప్రమేయం లేకుండా చేపట్టారు. అవసరమైన పారంపర్య సరిహద్దును అక్కడికక్కడ నిర్నయించడానికి పూనుకోన్నప్పుడు బర్మా ప్రభుత్వ అధికారుల సంఖ్య మనవారికంటే బలంగా ఉండడం జరిగింది. అప్పటినుండి భారత-బర్మాల సరిహద్దు గీత విషయంలో చిక్కులు తరచుగా వెలుగులో ఉంటున్నాయి. అందుబాటులో ఉన్న పత్రాల ప్రకారం మణిపూర్ లోని భారత-బర్మాల సరిహద్దుపై 98 సరిహద్దు స్తంబాలను (నంబరు 32 నుండి 130 వరకు) ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఆ స్థంబాలు (బి.పి.లు) కూడా కొన్ని వివాదాస్పద ప్రాంతాల్లో ఇంకా నిర్మించాల్సి ఉన్నది, తుయివంగ్-మోల్చం ప్రాంతంలో బి.పి.లు 64 నుండి 68 వరకు, తాము-మోరే ప్రాంతంలో బి.పి.లు 75 నుండి 79 వరకు, మరియు చోరో ఖునో ప్రాంతంలో బి.పి.లు 88 నుండి 95 వరకు. మొత్తానికి భారత-బర్మా సరిహద్దులోని మణిపూర్ విభాగంలో 35 కిమీల సరిహద్దుపై వివాదాలు ఇంకా ఈ రోజుకీ కొనసాగు తున్నాయి. అంతేగాకుండా కొన్ని ప్రాంతాల్లో బి.పి.లను తీసేయడంగానీ, కనబడకుండా పోవడంగానీ జరిగింది. ఇరుదేశాల మధ్య పారంపర్య సరిహద్దును పరిరక్షించేందుకు మణిపూర్ ప్రభుత్వం వరుసగా ఎన్నోసార్లు ప్రయత్నించింది, కానీ ఈ వివాదం ఇంకా పరిష్కరింపబడలేదు.

5. భారత సర్వే సంస్థ (ఎస్.ఒ.ఐ.) భారత-బర్మా సరిహద్దు గీతను రెండు వివిధ కొలమానాలతో రెండు పొంతన లేని సరిహద్దులను గీసింది, వాటి పేర్లు – ఎస్.ఒ.ఐ. టోపోషీట్ మాప్ 1973, ఎస్.ఒ.ఐ. టోపోషీట్ మాప్ 1976.

మణిపూర్ ప్రజలు దేశ భూభాగంకు, సరిహద్దులకు సంబంధిత విషయాల్లో చాలా పట్టింపుతో వ్యవహరిస్తారు. కాబా లోయను బర్మాకు కోల్పోవడం గురించి వారు ఇంకా అసంతృప్తితో ఉన్నారు. అటువంటి సందర్భంలో సరిహద్దు కంచెను పారంపర్యర్యంగా ఉండాల్సిన సరిహద్దు గీత ప్రకారం కాకుండా మన ప్రాంతాలను బర్మాకు కోల్పోయే విధంగా వేయిస్తే ప్రజలు గాబరాపడి, విశ్వాసాన్ని కోల్పోగలరు. ఈ విషయాలన్నీ తెలుసుకొని మణిపూర్ ప్రజలు ఇప్పుడు ప్రతిపాదించిన సరిహద్దుకు వ్యతిరేకముగా నిరసన ప్రదర్శనలు తలపెట్టారు; దీని వలన సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తత నెలకొని ఉన్నది.

సరిహద్దు కంచే వేయడం విషయంలో ప్రజలలో ఉన్న భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని బీజేపి మణిపూర్ విభాగం ఈ విషయంపై అక్కడికక్కడ అక్టోబరు 22, 2013 నాడు విచారణలు జరిపింది, దాని పరిణామాలు దేశ ఇతర ప్రాంతాలపై ఎలా ఉంతాయని అంచనా వేసింది. దెబ్బతిన్న గ్రామాల్లో (ఏ గ్రామాలయితే ఈ సరిహద్దు కంచే వలన మన దేశానికి దూరమవుతాయో) ఉన్న ఆలోచనను, మణిపూరు ప్రజల ఆలోచనను సుదీర్ఘ చర్చల ద్వారా వెలికి తీసి, ప్రజల్లో ఈ అవిశ్వాసం, అనుమాణాలు, కోపోద్రేకాలను కేంద్ర ప్రభుత్వం మాత్రమే దూరం చేయగలదు, అదికూడా సరిహద్దును గుర్తించడంలో జరిగిన తప్పిదాన్ని, అంటే దానిని నాలుగు కిమీలు మణిపూరు లోని మోరో ప్రాంతంలోని యంగోపోక్పి లోక్చాప్ జంతు సంరక్షణ కేంద్రం లోనికి జరపడాన్ని వెంటనే ఆపడం ద్వారా మాత్రమే, సాధించగలము అని నిర్ణయించాము. అందువలన, జాతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం ఈ క్రింది నిర్ణయాలను తీసుకోవాలని బీజేపి కోరుతున్నది:

1. సరిహద్దులో కంచే వేయడాన్ని ఎంటనే నిలపాలి, ఎందుకంటే ఇది వేయడం ద్వారా మునుపటి నుండి మనదిగా ఉండిన ప్రాంతం చాలా మ్యాన్మార్ వైపు మొగ్గే అవకాశం ఉన్నది. ఇప్పుడు కంచే వేయడానికి పూనుకొన్న ప్రాంతం భారత-మ్యాన్మార్ల మధ్య వివాదాస్పదమైన అంతర్జాతీయ సరిహద్దు గీతపై ఉన్నది. ఇటువంటి కంచే వేయడం మనము మ్యాన్మారుకు చాలా పెద్ద ఎత్తున మన స్థలాన్ని వదులుకొంటున్నామని విస్మరిస్తున్నట్టు తెలుస్తున్నది. జంతు సంరక్షణ కేంద్రం ప్రపంచంలోనే అతి సున్నితమైన విభిన్న జీవరాశులకు పేరొందినది, దానిని (భారత-బర్మాల మధ్య ఉన్న అతిముఖ్య ప్రాంతం) దక్షణ-తూర్పు

ఆసియాలో పాలిచ్చే జంతురాసులకు మూలకేంద్రంగా గుర్తించబడింది. కంచె వేసే చర్య చేపట్టే ముందు ఆయా విభాగాలు సదరు మంత్రిత్వ శాఖల నుండి పర్యావరణ వ్యవహారాలపై అవసరమైన ఆమోదాలను పొంది ఉండవలసింది.

2. ఇప్పటివరకు  మునుపటి సరిహద్దు ప్రకారం పూర్తిగా పరిష్కరించబడని సరిహద్దు గీత ప్రకారం, లేక రెండు దేశాల అధికారులూ కలిసి క్రొత్తగా సరిహద్దు స్తంబాలను గుర్తించడం ద్వారా గానీ సరైన సరిహద్దును వెంటనే మరోసారి గుర్తించాలి.  అంతేగాకుండా ఎస్.ఒ.ఐ. మాప్పులలో సరిహద్దులను పేర్కొన్న పత్రాలను ప్రచురించకుండా ఆపాలి, అదేవిధంగా గూగుల్ సైటులో ఇటువంటి తప్పుడు సరిహద్దుల వివరాలను ప్రచురించడాన్ని వెంటనే ఆపాలి.

3. ఆమోదయోగ్యమైన సరిహద్దులను నిర్ణయించిన తరువాత, సరిహద్దు స్తంబాలను మరలా గుర్తించిన తరువాత అంతర్జాతీయ అలవాటు ప్రకారం సరిహద్దు కంచెను నిర్మించాలి, అంటే సరిహద్దుకు రెండువైపులా 10 మీటర్ల చొప్పున కంచే కోసం, రెండు దేశాలకూ మధ్య   20 మీటర్ల ఎవరికీ చెందని ప్రాంతంగా గుర్తించాలి. లేకుంటే సరిహద్దు కంచెను భారత-బంగ్లాదేశ్ ల మధ్య త్రిపుర విభాగంలో సరిహద్దు కట్టినట్టు ఖరాఖండిగా ఇక్కడ కూడా కంచే వేయాలి.

4. ప్రతి సరిహద్దు ప్రాంతములోని స్తంబాల నిర్దుష్టస్థానాన్ని సరిగ్గా నిర్వచిస్తూ, ముఖ్యమైన నీటి పంపిణీ, సరిహద్దు నదులు, కాల్వలను గుర్తించగలిగిన పేర్లతో నిర్మించేందుకుగాను ఒక కమిటీని (హోం మంత్రిత్వ శాఖ, రాష్ట్ర హోం శాఖలతో కలిపిన) నియమించాలి, దాని వలన ఈ రాష్ట్రంలోని అంతర్జాతీయ సరిహద్దును కాపాడవచ్చు.

ఈ డిమాండ్లను వెంటనే కేంద్రం పరిగణనలోకి తీసుకొని, తగిన చర్యలు తీసుకొంటారనే ఆశాభావంతో మీకు వ్రాస్తున్నాను.

సంతకం (రాజ్నాథ్ సింగ్)

పంపవలసిన చిరునామా:
డాక్టర్ మన్మోహన్ సింగ్,
గౌరవ ప్రధాన మంత్రి
క్రొత్త ఢిల్లీ